విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

22న ఓటర్ల తుది జాబితా : కలెక్టర్

విశాలాంధ్ర-మచిలీపట్నం : భారత ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను జనవరి 22వ తేదీన ప్రకటించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు వెల్లడించారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి నగరంలోని కలెక్టరేట్ ఛాంబర్ లో డిఆర్వో పెద్ది రోజా, మచిలీపట్నం ఆర్డీఓ ఎం వాణిలతో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఇదివరకు జారీచేసిన షెడ్యూలు ప్రకారం వచ్చే జనవరి 5వ తేదీన తుది జాబితా ప్రకటనకు బదులుగా జనవరి 22వ తేదీకి మార్పు చేస్తూ సవరణ షెడ్యూలు విడుదల చేసిందని వివరించారు. అంతేకాకుండా ఈనెల 26 తో ముగియనున్న పెండింగ్ ఓటరు దరఖాస్తుల పరిష్కార గడువును వచ్చే జనవరి 12వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. ఆ తేదీలోగా ఫారం 6, 7, 8 దరఖాస్తులను, ఇతర అభ్యంతరాలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 5,391 ఫోటో ఒకే మాదిరిగా ఉన్న ఓటర్లు, 2,084 డెమోగ్రాఫికల్గా ఒకే విధంగా ఉన్న ఓటర్ల జాబితా పరిశీలించామని, అందులో 50 శాతం పైగా పరిష్కరించామని మిగిలినవి నిర్ణీత షెడ్యూలు లోగా సంబంధిత ఈఆర్ఓ ల ద్వారా పరిష్కరిస్తామన్నారు. గతంలో అవగాహన లోపం వల్ల మచిలీపట్నంలో ఒకే కుటుంబంలోని భార్యా భర్త ఇతర సభ్యుల ఓటర్లు పేర్లు వేరువేరు పోలింగ్ కేంద్రాల్లో ఉండటం జరిగిందన్నారు. పోలింగ్ శాతం తక్కువ ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తున్నామని, ఆ ప్రాంత పరిధిలోని ఓటర్లను చైతన్య పరచి ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఇందుకోసం అక్కడి రాజకీయ పార్టీలతో సంబంధం లేని వ్యక్తులతో బృందాలను ఏర్పాటు చేసి వారి సేవలను వినియోగించుకుంటామన్నారు. ఓటర్లంతా ఓటు హక్కు పూర్తిగా వినియోగించుకునేందుకు, స్నేహపూర్వక వాతావరణం లో ఓటర్లకు అవగాహన కలిగించేందుకు రాజకీయ పార్టీలు పూర్తిగా సహకరించాలని ఇందుకోసం అవసరమైన సలహాలు సూచనలు కూడా ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి రాజకీయ ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో టీడిపి ప్రతినిధి ఎస్ యశ్వంత్, బిఎస్పి ప్రతినిధి పి ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి సురేష్ డిటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షా కేంద్రాల్లో వీసీ తనిఖీ

విశాలాంధ్ర-మచిలీపట్నం : డిగ్రీ పరీక్షా కేంద్రాలను కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిగ్రీ మొదటి, మూడవ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమైన తొలి రోజే జిల్లా కేంద్రం మచిలీపట్నం లో పలు కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆంధ్రా జాతీయ కళాశాల, ఎస్ ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల, నోబుల్ కళాశాల, పద్మావతి మహిళా కళాశాల లలో పరీక్షలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో వసతుల గురించి అయా కాలేజ్ ల ప్రిన్సిపాల్, పరీక్షల పరిశీలకులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 50 పరీక్షా కేంద్రాల లో 25 వేల మంది విద్యార్థులు మొదటి, మూడవ సెమిస్టర్ పరీక్షలు రాస్తున్నారు. ఈ తనిఖీల్లో కృష్ణా విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డా కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆడ్డాడ ప్రసాద్

విశాలాంధ్ర-ఘంటశాల: ఘంటశాల మండలంతో పాటు ఘంటశాల గ్రామంలో జరుగుతున్న ఆక్రమణలు వెంటనే తొలగించాలనీ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆడ్డాడ ప్రసాద్ బుధవారం డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఘంటశాల మండలంలోని రోడ్డు పక్కన మార్జిన్‌లలో రోజు రోజుకు ఆక్రమణలు పెరిగిపోతున్నాయనీ, ఇలా ఆక్రమణలు గురికావటంతో రోడ్డు ఇరుకుగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మండలంలో ఎక్కడ ఎక్కడ ఆక్రమణలు ఉన్నాయో వాటిని తొలగించకపోవటం అత్యంత బాధాకరమన్నారు. ఈ ఆక్రమణదారులకు అధికార పార్టీ నేతలు కొమ్ము కాస్తున్నారన్నారు. ఇలా ఒకరిని చూసి మరొకరు ఆక్రమించుకుంటూ పోతే గ్రామం మొత్తం ఆక్రమణకు గురిఅవుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చెంతన ఆక్రమణలు, అలాగే మండలంలో ఎక్కడ ఎక్కడ ఆక్రమణలు గురిఅవుతున్నాయో వెంటనే అధికారులు స్పందించి తొలిగించాలనీ సీపీఐ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ముందుగా ఆక్రమణలు తొలగించాలనీ తహశీల్దార్ బి. రామానాయక్‌కు మెమోరాండం సమర్పించారు. ఆయనతోపాటు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు గుత్తికొండ రామారావు, సీపీఐ కార్యవర్గ సభ్యులు కోడి రాధాకృష్ణ, కోడి శ్రీనివాసరావు, జిల్లా మాజీ చేనేత అధ్యక్షులు కోదాటి నాగయ్య, సీపీఐ నాయకులు వాసు తదితరులు పాల్గొన్నారు.

కూలి రేట్లు పెంచాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్రవ్యాప్తంగా రూ.1.50 లక్షల మంది ముఠా కార్మికులకు సమగ్ర కార్మిక సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని, ముఠా కార్మికులకు యాజమాన్యాలు ఇస్తున్న కూలీ రేట్లను పెంచాలని ఏఐటీయూసీ నాయకులు చింతలూరి సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులందరికి ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని, భవిష్య నిధిని అమలు చేయాలని, 60 సంవత్సరాల నుండి ప్రతి కార్మికునికి సంక్షేమ నిధి నుండి నెలకు రూ.5000 వేలు పెన్షన్ అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటియూసి నాయకులు డి.రామకృష్ణ, జి.నాగశేషు, వి.దుర్గారావు, ఎం.ఆనంద్, సుధాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు సిద్ధపడుతున్న వలంటీర్లు ?

మద్దతు తెలపనున్న కార్మికసంఘాలు

విశాలాంధ్ర-కూచిపూడి : తమ డిమాండ్ల సాధనకై వలంటీర్లు కూడా సమ్మె చేసే యోచనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం!?. అయితే సంబంధిత సచివాలయాల అధికారులు తొందర పడవద్దని నచ్చజెప్పి బుజ్జగిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో కొన్ని ప్రాంతాలలో సమ్మెకు శ్రీకారం చుట్టినట్లు వాలంటీర్లకు సంబంధించిన గ్రూపులలో సమాచారం హల్ చల్ చేయటంతోఈ ప్రాంతంలో కూడా విధులు బహిష్కరించి సమ్మెకు దిగడానికి చేసిన ప్రయత్నాలను తాత్కాలికంగా విరమింప చేసినట్లు తెలిసింది. అంగన్వాడీ సిబ్బంది సమ్మెతో సచివాలయ సిబ్బందితోపాటు ప్రతి కేంద్రానికి ఇద్దరు వలంటీర్లను నియమించి గర్భిణీలకు, బాలింతలకు, ప్రీ స్కూల్ పిల్లలకు పోషకాహారాలను పంపిణీ చేయిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ నాలుగు డిమాండ్ల సాధనకైవీరు కూడా సమ్మెకు దిగితే శాఖపరమైన ఇబ్బందులు పడాల్సి వస్తుందనే ఉద్దేశంతో విరమింపచేసినట్లు తాజా సమాచారం. మరొక మూడు రోజుల్లో వైయస్సార్ పెన్షన్ కానుకపింఛన్లుపంపిణీ లాంటి కార్యక్రమాలు ఆగిపోరాదని సూచిస్తూ ఈ నెల నుంచి అదనంగా మరొక రూ.750 జీతం పెంచారు కాబట్టి వేచి చూడండని పలువురు ప్రజాప్రతినిధులు పలకటంతోమొవ్వ మండలంలో సమ్మె బాట పట్టాల్సిన పలు గ్రామాల వాలంటీర్లు తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిసింది. వలంటీర్లను స్వచ్ఛంద సేవకులుగా కాకుండా ఔట్‌సోర్స్ ఉద్యోగులుగా గాని, కాంట్రాక్టు ఉద్యోగులుగా కానీ గుర్తించాలని, నెలకి రూ.5 వేలు గౌరవవేతనంగా కాకుండా కనీసం నెలకు రూ. 18 వేల జీతం అందజేయాలని, తమను కూడా సచివాలయ సిబ్బంది మాదిరిగా రెగ్యులర్ చేయాలని, వలంటీర్ వ్యవస్థను పంచాయతీలకు ప్రజలకు మధ్య వారధి లాగానే కొనసాగించాలనే డిమాండ్లను పలువురు వలంటీర్లు ప్రస్తావించారు. వీరికి ఏఐటీయూసీ, సీఐటీయూ మద్దతు ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిస్తోంది.

ఎస్టీయూ వజ్రోత్సవాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కంకిపాడు : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వజ్రోత్సవాలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పీకా ఇమ్మానియేలు పిలుపునిచ్చారు. స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో బుధవారం వజ్రోత్సవాల గోడపత్రిక, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సంఘం 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. జనవరి 12, 13 తేదీల్లో కర్నూల్ జిల్లాలో నిర్వహించే వజ్రోత్సవాలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్ర దం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఏ శ్రీనివాస మూర్తి, జిల్లా అధ్యక్షుడు మండవ శ్రీనివాసు, ఉపాధ్యక్షుడు అక్కినేని సత్య వంతు, మండల అధ్యక్షుడు పచ్చిగళ్ళ సురేష్‌బాబు, నాయకులు పీడీ ప్రసాదరావు, ఎం. శ్రీనివాసరావు, వై శ్రీనివాసరరావు, టీ జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మైని లక్ష్మణస్వామి సతీమణి జయప్రద మృతికి సంతాపం తెలిపారు.

గన్నవరం పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ జయసూర్య

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం పోలీస్‌స్టేషన్‌ను బుధవారం డీఎస్పీ ఆర్ జి జై సూర్య సాధారణ తనిఖీలో భాగంగా తనిఖీలు నిర్వహించారు. స్టేషన్ మొత్తాన్ని రికార్డులను క్షుణంగా పరిశీలించారు. స్టేషన్ వాతావరణం సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గన్నవరం సిఐ పి కనకారావు, ఎస్సైలు ఎం శ్రీనివాస్, నాగరాజు, నవీన్, సిబ్బందిని అభినందించారు.

చెరకు పంట కోత ప్రయోగం

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రస్తుతం చెరకు సీజన్ లో పంట దిగుబడి ఎంత వస్తుందనే అంచనా వేయడానికి పంట కోత ప్రయోగం చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి ఎన్.పద్మావతి తెలిపారు.బుధవారం హనుమంతపురం లో చెరుకు రైతు శొంఠి లక్ష్మణరావు చేలోని చెరకు కోత ప్రయోగం చేయగా నలభైమూడు టన్నులు దిగుబడి వస్తుందని తెలిపారు.ఇటీవల కురిసిన వర్షాలకు పంట దిగుబడి కి తేడా లేదని చెరకు పంట బాగానే ఉందని స్థానిక వ్యవసాయాధికారి ఎస్.గణేష్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు బి.విష్ణువర్ధన రెడ్డి వైస్ యంపిపి కొడమంచిలి మహేష్ మాజీ యంపిపి శొంఠి వెంకటేశ్వరరావు విఆర్ఓ శ్రీనివాస రావు వ్యవసాయ సహాయకులు రవితేజ తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పను మడమ తిప్పని జగన్ కాగిత

విశాలాంధ్ర-పెడన : సీఎం జగన్మోహన్ రెడ్డి, నమ్మిన వారిని మోసం చేయడంలోనూ, ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చి మాట తప్పను మడమ తిప్పను అని చెప్పి నమ్మకద్రోహం చేశాడని పెడన నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు బుధవారం పెడన పట్టణంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి, చెల్లికిద్రోహం చేసి, తనను ఎత్తుకొని పెంచిన చిన్నాన్నను కిరాతకంగా హత్య చేసిన వ్యక్తులను కాపాడుతూ నమ్ముకున్న వారికి అన్యాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు సాదరబోయిన ఏడుకొండలు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, స్పందన నారాయణరావు, బూసం. అగస్టయ్య, మహమ్మద్ హమీదుల్లా (గుజ్రాల్), పరసా సూర్యనారాయణ, బూసం ఆనందరావు, బెజవాడ నాగరాజు, వెలికట్ల ప్రసాద్,పరసా. జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు

ఎన్నికల నిర్వహణలో అప్రమత్తం

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఎన్నికల సన్నద్ధత, నిర్వహణలో ప్రతి దశలోను అప్రమత్తత అవసరమని, పారదర్శకత, జవాబుదారీతనం ముఖ్యమని జిల్లా ఎన్నికల ప్రధానాధికారి, కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని ఆయన చాంబర్ లో జిల్లాలో ని ఈ ఆర్ ఓ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎన్నికలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ, కృష్ణాజిల్లాలోని మొత్తం 1752 పోలింగ్ స్టేషన్లలో 79. 77 కన్నా తక్కువ ఓటరు నమోదు జరిగిన పోలింగ్ స్టేషన్లు 415 ఉన్నాయన్నారు.ఆయా ప్రాంతాలనుబట్టి, కారణాలకు అనుగుణంగా ప్రఒక్క తప్పు లేకుండా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని పోలింగ్ శాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లోత్యేక సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. అలాగే ఓటర్ల జాబితాలో ఎక్కడా ఒక్క మరణం కానీ, డబుల్ ఎంట్రీ కానీ ఉండకుండా జాబితా ప్యూరిఫికేషన్ జరగాలని స్పష్టంచేశారు. రాజకీయ పార్టీల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా పరిష్కరించాల న్నారు. ఈవీఎంలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే ప్రతి మెటీరియల్‌ను మైక్రోప్లాన్‌కు అనుగుణంగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల జాబితా రూపకల్పనలో, రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలు, సూచలను స్వీకరిస్తున్నా మని తెలిపారు. సామాజికంగా బలహీనులు దుర్బలురులు (వల్నరబులిటీ) ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి, అందుకు గల కారణాలను గుర్తించి, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సోషల్ మీడియా ఫిర్యాదుల పరిష్కారం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ), ఎథికల్ ఓటింగ్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోల్ డే మేనేజ్‌మెంట్, ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితరాలపై కలెక్టర్ జిల్లా అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిణి పెద్ది రోజా, అవనిగడ్డ ఈఆర్ఓ, ముడా విసి రాజ్యలక్ష్మి, మచిలీపట్నం ఆర్డీవో ఎం. వాణి, గుడివాడ ఆర్డీవో పద్మావతి, ఉయ్యూరు ఆర్డీవో డి రాజు, డి ఎస్ ఓ పార్వతి,ఎస్సీ సంక్షేమ సాధికారిత అధికారి షాహిద్ బాబు, ఎస్సి కార్పొరేషన్ ఈ డి చంద్రలీల,కలెక్టరే ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రులను ముంచుతున్న జగన్

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఆంధ్రులను నమ్మించి వంచనకు గురి చేసిన నమ్మకద్రోహి జగన్ మోహన్ రెడ్డిని మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ రావు అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యలయంలో పాత్రికేయుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ సొంత ప్రయోజనం కోసం ఆంధ్ర ప్రజలను బలి పెట్టడం అతని లక్షణం మనీ, ఓట్లుసి గెలిపించిన పులి వెందుల ప్రజలకు నమ్మకద్రోహం చేశారు. ఎత్తుకుని పెంచిన చిన్నాన్నను అతికిరాతకంగా హత్య చేసిన నేరస్తులను కాపాడుతున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించిన కడప ప్రజలను మోసం చేసి కడప స్టీల్ ప్లాంట్ లేదు, అన్నమయ్య డాం బాధితుని నట్టేట ముంచాడని, కృష్ణ తుంగభద్ర జలాలపై హక్కుల్ని ధారా దత్తం చేసి రాయలసీమ ప్రాజెక్టులకు ద్రోహం చేస్తున్నారని ఆయన విమర్శించారు. నమ్మి ఓట్లేసిన దళితులు మైనారిటీలకు ద్రోహం చేసి వారి యొక్క సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి వారి ఆర్థిక వెనుకబాటుకు దారి తీసేలా చేస్తున్నారని జగన్ ప్రభుత్వాన్ని విమర్శించారు. అధికారంలోకి రావడానికి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీల సంగతి అటుంచితే ప్రజల సమస్యలే పట్టించుకోకుండా కాలం గడిపి వేయడం జగన్ నైజం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్,రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చుల సుబ్రహ్మణ్యం (బోస్),లంకే శేషగిరి,లంకే నారాయణ ప్రసాద్,బత్తిన దాస్,ఇలియాస్ పాషా, గుజ్జర్లపూడి బాబురావు, దండు సుబ్రహ్మణ్యం రాజు, పీవీ ఫణి కుమార్, లంకే హరి, పాల్గొన్నారు.

ఉచితాల పేరుతో ఆట్ డ్రైవర్ల పొట్ట కొట్టొద్దు : అంగడాల

విశాలాంధ్ర-గుడివాడ : ఉచితాల పేరుతో కష్టపడి జీవించే కార్మికుల పొట్ట కొట్ట వద్దంటూ ది గుడివాడ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు అంగడాల సతీష్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని అటో స్టాండ్ వద్ద అటో కార్మికులతో కలసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ అధికార ప్రతిపక్ష పార్టీలు ఉచితల పేరుతో కార్మికులకు అన్యాయం చేస్తునరన్నారు. ఆర్టీసీ బస్సుల్లో 50 దాటిన వారకి మాత్రమే మీనాహాయింపులతో కూడిన ఉచిత ప్రయాణాన్ని అనుమతించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాలస్వామి సుబ్బారావు ఎర్రబాబు అచ్చయ్య, జార్జి తదితరులు పాల్గొన్నారు.

యాక్టు 27ను వెంటనే రద్దు చేయాలి : సుధాకర్

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన యాక్టు 27, జీవో నెంబర్ 512ను అమలులోనికి తీసుకువచ్చిన చట్టాని వెంటనే రద్దు చేయాలని కోరుతు బార్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహర దీక్షలకు 10వ రోజు కోనసాగుతున్నాయి, బుధవారం అల్ ఇండియా న్యాయవాదుల సంఘ నియోజకవర్గ కార్యదర్శి వీరబత్తిన సుధాకార్ అన్నారు. అనతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకు వచ్చిన కొత్త చట్టం 27, జీవో నెంబర్ 512 వల్ల ప్రజల స్థిరాస్తులుపై కోర్టులో కాకుండా, ప్రభుత్వం తీసుకు వచ్చే ట్రిబ్యునల్‌తో పరిష్కంరిచాలని చూస్తుందన్నారు. దీనివల్ల ప్రజల స్థిరాస్థులు రాజకీయ కంబధ హస్తలలో వెళ్ళి పోతుందన్నారు. ఈ లాంటి చట్టాని వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ దీక్షలలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యం, ఆనంద్, నీలం మురళీకృష్ణ, బి.వి శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు, అజయ్, ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెన్నూరి వెంకటరత్నం, సభ్యులు బాజీఖాన్, ఎం.రాజేష్, కుటుంబరావు,నియోజవర్గ సర్పంచుల సంఘం నియోజవర్గ అధ్యక్షులు కకార్ల సుభాస్‌చంద్రబోసు(సురేష్) తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

మంత్రి జోగికి అంగన్‌వాడీల వినతి

విశాలాంధ్ర-పెడన : మా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు అంగన్వాడీల సమ్మె 16వ రోజు సందర్భంగా రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు బుధవారం పెడన పట్టణం బస్టాండ్ సెంటర్ నుండి మంత్రి కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి మంత్రి జోగి రమేష్‌ని కలసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారి సమస్యలను సానుకూలంగా విన్న మంత్రి జోగి.రమేష్ వారి డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, సిఐటియు పెడన మండల కార్యదర్శి పంచల నరసింహారావు, చేనేత జిల్లా కార్యదర్శి గోరు రాజు, అంగన్వాడి హెల్పర్స్ యూనియన్ బంటుమిల్లి ప్రాజెక్టు అధ్యక్షురాలు గోపి లక్ష్మి, సభ్యులు విఠలేశ్వరి, కమల, రజీనా తదితరులు పాల్గొన్నారు

ఆడుదాం ఆంధ్ర ఆటలు రెండవ రోజు



విశాలాంధ్ర-పెదపారుపూడి : ఆడుదాం ఆంధ్ర ఆటలు రెండవ రోజు యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగినట్లు ఎంపీడీవో టీ సీతా మహాలక్ష్మి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను గుర్తించి రాష్ట్రస్థాయి వరకు ఆయా క్రీడలను బట్టి పంపడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని అన్నారు. మండలంలోని చినపారుపూడి, పెదపారుపూడి, భూషణ గూళ్ళ, సచివాలయాల పరిధిలోని స్త్రీ, పురుషులు కబాడీ ఆరు టీములు ఆడినట్లు ఎంపీడీవో వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీతోనే బీసీలకు న్యాయం

విశాలాంధ్ర-గుడివాడ : ఆంధ్రప్రదేశ్‌లో బిసి సోదరులకు మేలు చేసేందుకే సీఎం జగన్ ప్రభుత్వం కులగణన చేపట్టిందని, వైసీపీ అధికారంలో ఉంటేనే బీసీలకు న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. బుధవారం స్థానిక జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాల వద్ద బిసి సంఘ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు గుడివాడ నియోజకవర్గ అధ్యక్షుడు దారం నరసింహారావు, మహిళా విభాగ అధ్యక్షురాలు యశోద యామినిదేవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకొల్లు మల్లేశ్వరరావుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమలో పాల్గొన్న కొడాలి నాని బిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిసి భవన్ నిర్మాణానికి 2వేల గజాల స్థలం మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు యన్.మారేష్, సంఘ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు మహేందర్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పుల్లయ్య, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం, నాయకులు షేక్ సయ్యద్, వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-గన్నవరం : గ్రామ సమస్యలు పరిష్కరించండిఅని సీపీఎం మండల కార్యదర్శి యం ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం గ్రామం సమస్యలు పరిష్కరించండి అని సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ఈఓకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్బంధంగా ఆంజనేయులు మాట్లాడుతూ గన్నవరంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని, గ్రామంలో దోమలు వ్యాపించి ప్రజలు దోమలు కుట్టి విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని ఆరోపించారు. సత్వర చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీయం కార్యదర్శి యం ఆంజనేయులు, వార్డు నెంబర్ ఉదయ్,అనుమోలు వెంకటేశ్వరవు,తాతారావు, మద్దిరెడ్డ చిన్నరామరాజు,రెడ్డి సీపీఐ నాయకులు నూతక్కి మోహనరావు , చాంగంటిపాటి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల భూ హక్కులు మింగే నల్లచట్టన్ని రద్దుచేయాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- దేశంలో ఏ రాష్ట్రంలో లేని చట్టలను పేదల భూహక్కులను మింగే నల్ల చట్టలను ప్రభుత్వం తీసుకువచ్చి భూకబ్జాదారులకు రాచబాటలు వేసే నల్ల చట్టలను రద్దు చేయాలని బంటుమిల్లి జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయవాదులు విదులు బహిష్కరించి బుదవారం కోర్టు బయట రిలే నిరహార దీక్షలు చేపట్టారు. బంటుమిల్లి కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు యాళ్ళ సోమశేఖర్ (శ్యాంబాబు) మాట్లాడుతూ ఎందరో న్యాయనిపుణులు ,మేధావులు తిరస్కరించిన ఏపి ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ను ఏ విధమైన చర్చ లేకుండా ఏకపక్షంగా అసెంబ్లీలో ఏకగ్రీవంగా చట్టన్ని చేయడం ఎంతవరకు సమంజసమని ఏపి ప్రభుత్వన్ని ప్రశ్నించారు. దీక్షలో న్యాయవాదులు కూనపురెడ్డి వీర రాంబాబు, పళ్లెం వెంకటేశ్వరరావు, అంగర రంగనాథ్, తమ్మన సురేష్, సుధాబత్తుల సురేష్, పులి పవన్ కుమార్, కొల్లా చంద్రశేఖర్‌లు కుర్చున్నారు. పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్, ప్రజాసంఘాల నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసుల అజయ్ గోష్, ముత్యాల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ స్ఫూర్తి మెటీరియల్

విశాలాంధ్ర-గుడివాడ : పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో జిల్లా ప్రజా పరిషత్ సౌజన్యంతో విద్యా శాఖ అందిస్తున్న స్ఫూర్తి మెటీరియల్‌ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని, అందరూ ఉత్తీర్ణులు కావాలని గుడివాడ డివిజన్ విద్యాశాఖ అధికారిణి పద్మారాణి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక గాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో స్ఫూర్తి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జిల్లా పరీక్షల బోర్డు కార్యదర్శి షేక్ జాన్‌సాహెబ్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మొవ్వ పురవీధులలో అంగన్వాడీల ప్రదర్శన

విశాలాంధ్ర-కూచిపూడి : అంగన్వాడీ సిబ్బంది 16వ రోజైన బుధవారం మొవ్వ గ్రామ పురవీధులలో నినాదాలతో ప్రదర్శన కొనసాగించారు. అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో పురవీధులలో ఊరేగింపు నిర్వహించినట్లు సిబ్బంది తెలిపారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ : తిరువూరు మండలం పెద్దవరంలో సీపీఐ మండల పార్టీ కార్యదర్శి నృసింహాద్రి వనమాలి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం కర్షక, శ్రామిక వర్గ దోపిడీ విముక్తి కోసం 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్భావించిందని తెలిపారు. నాటి నుండి నేటి వరకు పెట్టుబడిదారీ బూర్జువా వ్యవస్థలకు వ్యతిరేకంగా నినాదిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ, కార్మిక, కర్షక, మహిళా, యువజన, విద్యార్థి, ఉద్యోగ. సమస్యలతో పాటు బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం ప్రజల ప్రజా సమస్యల సాధన కోసం పోరాడుతుందన్నారు. 1917 రష్యాలో విజయవంతమైన అక్టోబర్ సోషలిస్టు మహా విప్లవం ప్రభావంతో మనదేశంలో 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో ఆవిర్భవించింది చెప్పారు. భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొంటూ రైతులు వ్యవసాయ కూలీలు మహిళలు కార్మికులు పేద మధ్యతరగతి ప్రజానీకం కోసం మహోజ్వల పోరాటాలు చేసిన చరిత్ర సీపీఐదే అన్నారు. దున్నేవానికి భూమి నినాదంతో దేశవ్యాప్తంగా భూ పోరాటాలు నిర్వహించి, తెలంగాణ సాయుధ పోరాటం చేసిలక్షల ఎకరాలను పేద ప్రజలకు పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందన్నారు. దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ఉగ్ర మూకలకు అడ్డుగా నిలిచి, శ్రామిక పీడిత అన్ని వర్గాల ప్రజల కోసం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల పార్టీ నాయకులు పగిడిమిల్లి రవి. మారే పోగు పుల్లయ్య పి.వెంకటి, పి కస్తూరి,కృష్ణయ్య, నాగరాజు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

సుంకర వీరభద్రరావు భవన్‌లో:

తిరువూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సుంకర వీరభద్రరావు భవన్ వద్ద జరిగిన కార్యక్రమంలో పార్టీ పతాకాన్ని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో నాడు తెల్ల దొరలతనాన్ని తరిమి కొట్టినప్పటికీ నేడు నల్ల దొరతనం రాజ్యమేలుతుందని విమర్శించారు. తిరువూరు బోసు బొమ్మ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎర్రజెండాని సీపీఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన 98 ఏళ్ల కాలంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో వీరోచిత పోరాటాలు, మహోన్నత త్యాగాలు, మహత్తర విజయాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ విప్లవాత్మక, సాహసోపేత ప్రస్థానం 99వ సంవత్సరంలోకి అడుగు పెట్టిందని అన్నారు. స్వతంత్ర సమరంలో అగ్ర భాగాన ఉండి పోరాడిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ ఉందన్నారు. సోషలిస్టు సమాజంలోనే పౌరులందరికీ సమాన హక్కులు లభిస్తాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సీపీఐ అనేక ఉద్యమాలు చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు పట్టణ సహాయ కార్యదర్శి ఎస్కే సుభాని, ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు ఎస్కే మీరా కార్పెంటర్, ఎస్కే మస్తాన్, అయినాల ముత్తయ్య ,పల్లపు మురళి ,బాణాల అశోక్, పాలకుర్తి సునీల్ ,ఎస్కే యాకూబ్, బత్తుల వెంకటేష్, తోట పిచ్చయ్య, మేడేపల్లి నరసింహారావు, ఎస్ కే హసన్, పల్లపు శీను, ఆటో వర్కర్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో ఆరు కేంద్రాల్లో సీపీఐ జెండాను పార్టీ నాయకులు ఆవిష్కరించారు.

సీపీఐ నాయకులు నానాజీకి మృతి

- శ్రద్ధాంజలి ఘటించిన సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ : సీపీఐ 40వ డివిజన్ శాఖ సీనియర్ నాయకులు వాడపల్లి నానాజీ (65) బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. నానాజీ మరణ వార్త తెలియగానే సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు విద్యాధరపురం ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డు లోని తన ఇంటికి చేరుకుని నానాజీ భౌతికయంపై పార్టీ జెండా కప్పి,శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ నానాజీ గత 45 సంవత్సరాలుగా పార్టీలో పని చేస్తున్నారు. గట్టు వెనక కుమ్మరిపాలెం సెంటర్ ప్రాంతంలో ఆనాటి పార్టీ నాయకులు మాలంపాటి భాస్కరరావు నాయకత్వంలో యువజన సమైక్యల చేరిన నానాజీ పార్టీ నిర్వహించిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారని తెలిపారు. పాత ఒకటవ డివిజన్ పార్టీ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారని గుర్తు చేసుకున్నారు. నగర కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, పార్టీ డివిజన్ కార్యదర్శి టి.పూర్ణయ్య, పార్టీ నాయకులు బాపనపల్లి రవి , కోటా రాంబాబు, నడకుదిటి వెంకటేశ్వరరావు, అహ్మదాలి, శంషుద్దీన్, సిహెచ్. నాంచారమ్మ, అండిమాని నాగమణి, ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం, మాజీ డిప్యూటీ మేయర్ సిరిపురపు గ్రీటన్, తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు. గురువారం ఉదయం 9 గంటలకు భవానిపురం తహసీల్దార్ కార్యాలయం వెనక నానాజీ ఇంటి వద్ద నుండి అంతిమయాత్ర ప్రారంభమవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

డప్పుల పోటీలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: క్రిస్మస్, నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండగల సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం (ఏపీడీకేఎస్) ల సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 3వ తేదీ ఉదయం 10 గంటలకు జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ లో జరిగే డప్పుల పండగ, డప్పుల పోటీలను జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా డప్పు కళాకారుల సంఘం కార్యదర్శి ఎం కుటుంబరావు కోరారు.

భవానీల దీక్షా విరమణలకు ప్రత్యేక ఏర్పాట్లు : చైర్మన్, ఈవో

-లక్షలాది మంది భవానీల రాక -ప్రతి భక్తుడికి 20గ్రాముల ఉచిత లడ్డూ
- పాలక మండలి సమావేశంలో పలు కీలక అంశాలకు ఆమోదం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిర్వహణలో నూతన ఏడాది జనవరి 3వ తేదీ నుండి 7 వరకూ జరుగు భవానీ దీక్షల విరమణలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ పాలకవర్గ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్. రామారావు తెలిపారు. బుధవారం బ్రాహ్మణ వీధిలోని జమ్మిదొడ్డి మీటింగ్ హాలు నందు ఎనిమిదవ ఆలయ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన దసరా ఉత్సవాలు తదితర అంశాలపై పాలకమండలి తగు నిర్ణయాలు తీసుకున్నారు. పాలకవర్గం సమావేశంలో చర్చించిన పలు అంశాల గురించి మీడియాతో చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో కేఎస్ రామారావు మాట్లాడుతూ జనవరి 3వ తేదీ నుండి 7వ తేదీ (మొత్తం ఐదు రోజుల పాటు) జరుగు భవానీ దీక్షల విరమణలకు మన రాష్ట్రం నుండే గాక, తెలంగాణ తదితర ప్రాంతాల నుండి సుమారు 5 లక్షల మంది పైగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. ప్రతీ భక్తునికి ఉచిత ప్రసాదంలో భాగంగా 20 గ్రాముల ఉచిత లడ్డు ఇవ్వాలని నిర్ణయించామని, ప్రసాదంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తున్నామని, భక్తులు ఎంతమంది వచ్చినా వారికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉచిత ప్రసాదం పంపిణీని ప్రతిరోజూ ఆలయానికి వచ్చేవారికి లడ్డూ, పులిహోర, చక్రపొంగలి వంటి ప్రసాదాలను పంపిణీ చేస్తామన్నారు. శబరిమలలో భక్తుల రద్దీని దఅష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకున్నామని, భక్తులందరూ కూడా తమవంతుగా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. అన్నీ కౌంటర్స్‌లో టికెట్స్ తీసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని, సీతమ్మ వారి పాదాలు, పున్నమి, భవానీ ఘాట్‌లలో కేశఖండన శాలలు ఏర్పాట్లు, స్నానానికి 800 షవర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గత సంవత్సరం సుమారు 15 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచగా, ఈ ఏడాది 20 లక్షల లడ్డు ప్రసాదాలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. భవానీ భక్తుల కొరకు నాలుగు హోమ గుండాలు ఏర్పాటు చేస్తున్నామని, గిరి ప్రదక్షి చేసే భవానీల కోసం కొండ చుట్టూ 15 వైద్య శిబిరాలు, మంచినీరు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ ఏడాది భవానీల దీక్షల విరమణ కోసం రూ. 3 కోట్లు బడ్జెట్ కేటాయించామన్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనుమానంతో భార్య హత్య

విశాలాంధ్ర-వీరులపాడు: భార్య భర్తల గొడవల నేపథ్యంలో భార్యను హత్య చేసి పరారయిన ఘటన వీరులపాడు గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. భర్త సుందర్రావు భార్య మేరీని గొంతుకోసి పరారయ్యాడు. వివరాలలోకి వెళితే భార్యభర్తల మధ్య తరుచూ గొడవ జరుగుతుండటంతో, భార్యపై ఉన్న అనుమానంతో పెనుగ్రంచిపోలు మండలం శివాపురం గ్రామం నుండి 20 రోజుల క్రిందట భార్య పుట్టిల్లు వీరులపాడు గ్రామానికి వచ్చి వేరు కాపురం ఉంటున్నారు. అయినప్పటికీ గొడవలు సర్దుమనగక పోవటంతో మంగళవారం రాత్రి మద్యం మత్తులో భార్య గొంతు కోసి భర్త సుందరరావు పరారయ్యాడు.మృతురాలి తండ్రి మండూరి చిన్ని ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్సై మహాలక్ష్ముడు తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా-యువకుడి మృతి

విశాలాంధ్ర-వీరులపాడు: మండలం లోని పెద్దాపురం గ్రామ శివారులో డ్రైవర్ అతివేగంతో ట్రాక్టర్ నడపటంతో అదుపు తప్పి బోల్తా పడటంతో యువకుడు అక్కడి కక్కడే దుర్మరణం పాలయ్యాడు. ట్రాక్టర్ అల్లూరు నుండి పెద్దాపు రం కి వెళ్తుండగా ట్రాక్టర్ బోల్తా పడటం తో డ్రైవర్ శివకృష్ణ ట్రాక్టర్ క్రింద చిక్కుకున్నాడు. ప్రొక్లైన్ సహాయంతో ట్రాక్టర్ ని తీయగా శివకృష్ణ అప్పటికే మరణించివున్నాడు.మృతుడు అవివాహితుడు, అల్లూరు గ్రామస్తుడు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-వీరులపాడు: అప్పులబాధ తాళలేక పత్తి రైతు పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డ ఘటన మంగళవారం నరసింహారావుపాలెంలో చోటు చేసుకుంది. వీరులపాడు మండలం నరసింహారావుపాలెం గ్రామానికి చెందిన గల్లా చిన్న పున్నయ్య (38) అనే రైతు 4ఎకరాలు పత్తి సాగు చేస్తున్నాడు. పత్తి దిగుబడి లేక, ఉన్న పత్తికి గిట్టుబాటు ధర లేక వ్యవసాయంలో నష్టం వచ్చి అప్పులబాధతో మంగళవారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హుటాహుటిన కంచికచర్ల లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించగా బుధవారం మరణించాడు. అతనికి భార్య , ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి ఉన్నారు.

గుంటుపల్లిలో బీహార్ యువకుడి దారుణ హత్య!

- పంటకాలువలో మృతదేహం
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ రూరల్ మండలం గుంటుపల్లిలో ఓ యువకుడు దారుణ హత్యకు గురైయ్యాడు. ఈ ఘటన బుధవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బీహార్ రాష్ట్రానికి చెందిన రాంసింగ్(27) గత కొంతకాలంగా గుంటుపల్లిలో ఉంటూ టైల్స్ పనులు చేస్తున్నాడు. అతని పాటు మరి కొంత మంది యువకులు పనులు చేస్తున్నారు. ఉదయం గుంటుపల్లి పంటకాలువలో రాంసింగ్ మృతదేహాన్ని గ్రామస్తులు కంటపడింది. వారు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం పై గాయాలు ఉండటంతో గుర్తుతెలియని దుండగులు హత్య చేసి పంటకాలువలో పడేసి ఉంటారని భావిస్తున్నారు. తల్ల పై బలమైన గాయం, ఘటన స్థలంలో రక్తపు మరకలు ఉన్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడా రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు ఆడుదాం ఆంధ్రా మెగా ఈవెంట్ క్రీడా పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. క్రీడా రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు ప్రారంభించినట్లు తెలిపారు. స్థానిక కృష్ణలంక అమరజీవి పొట్టిశ్రీరాములు మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో బుధవారం కలెక్టర్ తూర్పు నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్‌తో కలిసి ఆడుదాం ఆంధ్రా రెండో రోజు క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రికెట్, బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు అనేవి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని, క్రీడలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్‌లు పీ.కుమారి, ఏ.శేషగిరిరావు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధ ప్రిపరేషన్‌తోనే విజయం

పటిష్ట ప్రణాళిక ప్రకారం ప్రిపరేషన్ కొనసాగించడం ద్వారా పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. విజయవాడ, కానూరు, అశోక్ నగర్ బీసీ స్టడీ సర్కిల్స్‌లో బుధవారం ఏపీపీఎస్సీ గ్రూప్-2 ఉచిత శిక్షణ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు. ప్రభుత్వ బీసీ స్టడీ సర్కిల్స్‌లో అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఏపీపీఎస్సీ గ్రూప్-2కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల శిక్షణలో నిపుణులైన అధ్యాపకులతో బీసీ స్టడీ సర్కిల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ కోసం 77 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ, మెటీరియల్ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్టడీ సర్కిల్ ద్వారా అందిస్తున్న సేవలు ద్వారా కష్టపడి చదివి పరీక్షల్లో విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎం.రుక్మాంగదయ్య పాల్గొన్నారు.

ప్రజలకు సేవలందించడంలో ఉద్యోగుల పాత్ర కీలకం

ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకమని, రానున్న సాధారణ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడంలో ఉద్యోగుల సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ పశ్చిమ కృష్ణా శాఖ రూపొందించిన 2024 నూతన సంవత్సర కేలెండర్‌ను స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు సాధారణ సేవలను పారదర్శకంగా ప్రజలకు అందజేయడంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఏపీ ఎవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన అనంతరం జిల్లాకు తొలి కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి ప్రజా కలెక్టర్‌గా పేరుప్రఖ్యాతలు పొందిన కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. ఉద్యోగ సంఘం నేతల విజ్ఞప్తులు చేయకముందే సమస్యలను పరిష్కరించడంలో చూపిస్తున్న చొరవ ఉద్యోగుల మనసులను గెలుచుకుందన్నారు. ఉద్యోగులకు సంబంధించి హెల్త్ కార్డుల పథకాన్ని సమర్ధవంతంగా అమలుచేసి ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీవో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఇక్బాల్, అసోసియేటెడ్ అధ్యక్షులు పీ.రమేష్, కోశాధికారి బీ.సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు ఎం.రాజుబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బీ.వెంకటరమణ, జాయింట్ సెక్రటరీలు దిలీప్‌కుమార్, కే.శివలీల, నగర శాఖ కార్యవర్గ సభ్యులు నజీరుద్దీన్, మధుసూదనరావు, వీవీ.ప్రసాద్, భాస్కర్, గణేష్, శివశంకర్ పాల్గొన్నారు.

రాయనపాడు వ్యాగన్ వర్క్‌షాప్ టీమ్‌కు డీఆర్‌ఎం క్రికెట్ ట్రోఫీ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాయనపాడు వ్యాగన్ వర్క్‌షాప్ టీమ్ 7వ డిఆర్ఎం కప్- ఇంటర్-డిపార్ట్‌మెంటల్ క్రికెట్ ట్రోఫీని సొంతం చేసుకుంది, దీనిని డిఆర్ఎం చేతుల మీదుగా అందజేశారు. విజయవాడ డివిజన్‌లోని అన్ని విభాగాల కోసం 7వ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవాడ డివిజన్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్వర్యంలో నగరంలోని రైల్వే స్టేడియంలో ఈనెల 15 నుండి 27 వరకు నిర్వహించింది. సిబ్బందిని క్రీడలు ఆడేలా ప్రోత్సహించేందుకు ఉద్యోగుల కోసం ఈ ఇంటర్-డిపార్ట్‌మెంటల్ క్రికెట్ టోర్నమెంట్‌ని నిర్వహించింది. టోర్నమెంట్‌లో కింది బ్రాంచ్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న మొత్తం 14 జట్లు పోటీపడ్డాయి, (1) మెకానికల్-సీ అండ్ డబ్ల్యు, (2) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్), (3) కమర్షియల్, (4) ఎలక్ట్రికల్ లోకో షెడ్ (ఈఎల్ఎస్), (5) డీజిల్ లోకో షెడ్ (డిఎల్ఎస్), (6) ఆపరేటింగ్, (7) ఖాతాలు, (8) సిబ్బంది, (9) ఇంజనీరింగ్, (10) ఎలక్ట్రికల్ / మెయింటెనెన్ (11) ఎలక్ట్రికల్ టిఆర్ఓ, (12) సిగ్నల్ & టెలికమ్యూనికేషన్స్ (13) రాయనపాడు వ్యాగన్ వర్క్‌షాప్ మరియు (14) ఎలక్ట్రికల్ టీఆర్‌డి ఉన్నాయి.అన్ని క్రికెట్ మ్యాచ్‌లు ఒక్కో జట్టుకు 20 ఓవర్ల చొప్పున నాకౌట్ పద్ధతిలో జరిగాయి. సెమీఫైనల్స్ మరియు ఫైనల్స్‌లోని మ్యాచ్‌లు ప్రతి జట్టుకు 25 ఓవర్ల పరిమితిని కలిగి ఉన్నాయి. ఫైనల్ మ్యాచ్ బుధవారం ఎలక్ట్రికల్ (టిఆర్ఎస్ఓ)-రాయనపాడు వ్యాగన్ వర్క్‌షాప్ జట్ల మధ్య జరిగింది. ఈ టోర్నమెంట్‌లో రాయనపాడు వ్యాగన్ వర్క్‌షాప్ జట్టు విజయం సాధించి ట్రోఫీని సొంతం చేసుకుంది. ఎలక్ట్రికల్ (టీఆర్ఎస్ఓ) టీమ్ రెండో స్థానంలో, ఎలక్ట్రికల్ లోకో షెడ్ (ఈఎల్ఎస్) టీమ్ మూడో స్థానంలో నిలిచాయి.ఎలక్ట్రికల్ (టీఆర్ఎస్ఓ) టీమ్‌కి చెందిన కె సాగర్ మ్యాన్ ఆఫ్ ద సిరీస్ గా నిలిచారు. టోర్నమెంట్‌లోని అత్యుత్తమ 25 మంది క్రీడాకారులు తదుపరి దక్షిణ మధ్య రైల్వే ఇంటర్-డివిజనల్ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో విజయవాడ డివిజన్‌కు ప్రాతినిధ్యం వహిస్తారు. విజేతగా నిలిచిన రాయనపాడు వ్యాగన్ వర్క్‌షాప్ టీమ్‌కు డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్ ట్రోఫీని అందజేశారు. అద్భుతమైన ఆటను ప్రదర్శించిన అన్ని బృందాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎం డి.శ్రీనివాసరావు(మౌలిక సదుపాయాలు), సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్,డివిజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి వల్లేశ్వర తొక్కల,ఎడిఎఫ్ఎమ్ పి వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికుల సమ్మెకు సీపీఐ మద్దతు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : మున్సిపల్ ఉద్యోగులు, కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్ చేయాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు చేస్తున్న సమ్మెకు సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా మాట్లాడుతూ మున్సిపల్ కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్, రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, క్లాప్ ఆటోల డ్రైవర్లకు 18500 రూపాయలు వేతనం ఇవ్వాలని, మున్సిపల్ ఆప్కాస్ ఉద్యోగులు, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, గాట్యూటీ, సగం జీతం, పెన్షన్ ఇవ్వాలని, పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ రద్దు చేయాలని, ఓపిఎస్ అమలు చేయాలని, పంచాయతీలలో కరోనా, వరదలు, విపత్తుల సందర్భంగా కొత్తగా తీసుకున్న కార్మికులకు అప్కాస్ జీతాలు, హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ రామనాథం,సీపీఐ,ఏఐటీయూసీ నాయకులు జూనె బోయిన శ్రీనివాసరావు, ఆంబోజి శివాజీ, పోతుపాక వెంకటేశ్వర్లు, కార్మికులు ఎలకమ్మ, రంగమ్మ, తిరుపమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుబాళించిన సినీ స్వర సుమ సౌరభం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై జరిగిన సినీ సంగీత విభావరి సంగీత సాహిత్యాల సుమ సౌరభాన్ని శ్రోతలకు గుభాళింప చేస్తూ సాగింది. గాయని గాయకులుగా స్వాతి, శ్రీ దుర్గా నాగమణి, వి కామేశ్వరి, మల్లీశ్వరి, శ్రావణి, మద్దెల శ్యాంప్రసాద్, డేవిడ్ రాజు, వెంకట్, దిలీప్, పార్థసారథి, నాగభూషణం, శేషగిరిరావు లు పలు చిత్రాలలోని పాటలను రస రమ్యంగా పాడి వినిపించారు.

గాయని షబానాకు ఆత్మీయ సత్కారం...

రైల్వే సాంస్కృతిక పోటీలలో పాల్గొని విజేతగా నిలిచి అవార్డు సాధించుకున్న గాయని షబానాకు అదే వేదికపై ఆత్మీయ సత్కారం జరిగింది. చింతకాయల చిట్టిబాబు పర్యవేక్షించగా అతిథులుగా తటవర్తి సూర్యనారాయణ, చీదెళ్ళ నాగేశ్వరరావు, గోళ్ళ నారాయణరావు, శింగంశెట్టి చంద్రశేఖర్, డాక్టర్ చెట్లపల్లి మారుతి ప్రసన్న, బి.వి వీరభద్రరావు, జ్ఞాన కిషోర్ తదితరులు పాల్గొని కళాకారులను అభినందిస్తూ షబానా మరిన్ని పోటీలలో పాల్గొని విజేతగా నిలిచి విజయవాడ కీర్తిని ఇనుమడింప చేయాలని అభినందించారు.

సర్పంచ్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

- టూటౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అంబాపురం సర్పంచ్ సీతయ్య పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని వడ్డెర సంఘం నాయకులు ఆందోళన చేశారు. విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. ఈనెల 25వతేదీన అంబాపురంలో వల్లభనేని ప్రధాన అనచరుడు బెంజిమెన్ దుడ్డు కర్రతో దాడికి పాల్పడ్డాడు. అదే రోజు రౌడీ రాజ్యం నాటక ప్రదర్శనను సర్పంచ్ పోలీసులతో అడ్డుకుంటున్నాడని అనుమానంతో సర్పంచ్ దాడి చేశారు. తీవ్రగాయాలైన సర్పంచ్ రెండు రోజుల పాటు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపొందారు. విషయం తెలుసుకున్న వడ్డెర సంఘం నాయకులు, గ్రామస్తులు పోలీస్‌స్టేషన్ ముందు చూట్టుముట్టారు. ఈ సందర్భంగా బీసీ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు రమణ, వడ్డేర సాధికార సమితి కన్వీనర్ వెంకట, ఓర్సు ప్రేమ్ రాజులు మాట్లాడుతూ విజయవాడ గ్రామీణం అంబాపురం గ్రామ సర్పంచ్ గండికోట సీతయ్యపై గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ముఖ్య అనుచరుడు బెంజిమెన్ దాడి చేయటాన్ని నిరసిస్తూ రాష్ట్ర వడ్డీర సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విజయవాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టామన్నారు. గ్రామ సర్పంచి పై వైకాపా నాయకుడు దాడికి తెగబడిన వీడియోలు సాక్షాదారాలుగా ఉన్న నేపథ్యంలో పోలీసులు అతనిపై కేసు నమోదు చేయడానికి ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.. బీసీ వర్గానికి చెందిన తమ నాయకుడు సర్పంచ్ బహిరంగంగా దుడ్డు కర్రతో దాడి చేసినప్పటికీ ఇప్పటివరకు నిందితుడిని అరెస్టు చేయకపోవడం నిందితుడిపై హత్యాయత్నం కింద సెక్షన్లు నమోదు చేయకపోవడం రాజకీయ ఒత్తిళ్లు పోలీసు పై ఉన్నాయని అనుమానం తమ కలుగుతుందన్నారు. వెంటనే వైకాపా నాయకుడు ఎమ్మెల్యే వంశీ అనుచరుడు బెంజిమెన్ అరెస్టు చేయకుంటే శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేయనున్నమని ఈ సందర్భంగా నాయకులు ప్రకటించారు. పశ్చిమ ఏసీపీ డాక్టర్ హనుమంతరావు నాయకులతో మాట్లాడి మూడు రోజుల్లో చట్టపరిధిలో చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు.

CHANGE OF NAME

I, **PATHRI TIRUMALA NAGA SATYA SURESH KUMAR** (OLD NAME), **S/o. P. VENKATA RAMANA,** R/o. D.No. 24-23-13, Pasupuletivari Veedhi, Durgapuram, Vijayawada- 520003. NTR Dist, A.P. I have Changed my name as **PATHRI TIRUMALA NAGA SATYA SAI SURESH KUMAR (NEW NAME), S/o. P. VENKATA RAMANA,** Here-after, my name is Known as **PATHRI TIRUMALA NAGA SATYA SAI SURESH KUMAR (NEW NAME), S/o. P. VENKATA RAMANA.**

లింకు డాక్యుమెంట్లు పోయినవి

యన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, దుర్గా అగ్రహారం, అచ్చమాంబ వీధి, డో.నెం. 30-13-19 నివాసస్తురాలు ఐలాపురం రాజా గారి భార్య ఐలాపురం సుష్మ అను నేను ది. 22.12.2023వ తేదీన విజయవాడ, గవర్నరుపేట, లెనిన్ సెంటర్‌లో షాపింగ్‌కు వెళ్ళు చుండగా నాయొక్క చేతినంచి ఎక్కడో పడిపోయినది. ఆ సంచిలో నాయొక్క ఆస్తికి సంబంధించిన రెండు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ వున్నవి. అనగా నాయొక్క స్థిరాస్థికి సంబంధించిన అనగా తెలంగాణలోని నారపల్లి సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయములో నా పేరుతో రిజిష్టరు కాబడిన దస్తావేజు నెం. 1278/2010 రు యొక్క రెండు లింకు డాక్యుమెంట్స్ అనగా ది.29.06.2010న తెలంగాణలోని నారపల్లి సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయములో రిజిష్టరు కాబడిన డాక్యుమెంట్ నెం. 1233/2010 (అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ) ఒరిజినల్ డాక్యుమెంట్ మరియు ది.06.08.2003న తెలంగాణలోని ఘట్కేసర్ సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయములో రిజిష్టరు కాబడిన డాక్యుమెంట్ నెం. 8682/2003 ఒరిజినల్ డాక్యుమెంట్ ఆ సంచిలో వున్నవి.
కనుక పై తెలిపిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికినచో పై తెలిపిన చిరునామాలో అందచేసినయెడల తగిన పారితోషకం యివ్వబడును.
© 99490 73333

ప్రకటన

నా క్లయింటున్నూ విజయవాడ వాస్తవ్యులైన వాండ్రాసి హేమ కన్నబాబు వెంకట గురునాధం గారి భార్య అయిన పుష్పాంజలి గారికి చెందిన ది.06-07-2017 ఒరిజనల్ దఖలు దస్తావేజును విజయవాడ, కొత్తపేట, కె.బి.ఎన్. కాలేజి సమీపంలో బస్సులో ది.25-11-2023 తేదీన పోగొట్టు కొనినారు. సదరు ఒరిజనల్ దఖలు దస్తావేజు దొరికినవారు, యీ దిగువ తెలిపిన నా క్లయింటు చిరునామాకు పంప గలరు. సదరు ఒరిజనల్ దస్తావేజు ఉపయోగించి ఎట్టి లావాదేవీలు, అన్యాక్రాంతములు జరిపిన యెడల నా క్లయింటునూ ఎంత మాత్రము బైండు చేయజాలవనియు అందరికి యిందు మూలముగా తెలియచేయటమైనది.
నా క్లయింటు చిరునామా:
వాండ్రాసి పుష్పాంజలి
భర్త. హేమ కన్నబాబు వెంకట గురునాధం
డోర్ నెం.9-22-3, పోతిన అప్పన్న వీధి,
కొత్తపేట, విజయవాడ

యం.డి.ఎన్. నాగేశ్వర గుప్త
అడ్వకేట్
యం.ఎస్. వీధి, హనుమాన్‌పేట
విజయవాడ-520003
విజయవాడ ది.27-12-2023

చదువుకున్న కళాశాలకే ముఖ్య అతిథిగా రావడం అదృష్టం

– కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.జ్ఞాన మణి
–సౌత్ జోన్ టెన్నిస్ టోర్నీ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : తాను చదువుకున్న కళాశాల అయినా ఆంధ్ర లయోల కళాశాలలో ముఖ్య అతిథిగా పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.జ్ఞాన మణి అన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విజయవాడ ఆంధ్ర లయోల కళాశాలలోని టెన్నిస్ అకాడమీలో దక్షిణ మండల అంతర విశ్వ విద్యాలయాల టెన్నిస్ పురుషుల టోర్నమెంట్ ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా యూనివర్సిటీ ఆధ్వర్యంలో 11 సంవత్సరాల క్రితం టెన్నిస్ టోర్నీ లయోల కళాశాలలోనే నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. వివిధ వర్సిటీల నుండి వచ్చిన క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, వర్శిటీ అందరి తరపున ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు. రిజిస్ట్రార్ డా.పి.వీర బ్రహ్మాచారి టోర్నీ నిర్వహణ ఏర్పాట్లు స్వయంగా తానే దగ్గర ఉండి పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. ఆ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. వర్శిటీ రిజిస్ట్రార్ డా.పి.వీర బ్రహ్మాచారి మాట్లాడుతూ వర్శిటీ సిబ్బందితో పాటు అనుబంధ కళాశాలల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించడంతో టోర్నీ నిర్వహణ సులువైందని ఆయన పేర్కొన్నారు. అనంతరం వర్శిటీ మాజీ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డా.ఎన్.శ్రీనివాసరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా విశ్వ విద్యాలయం స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డా.జె.నవీన లావణ్య లత, ఆంధ్ర లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాథర్ కిషోర్, కన్వీనర్ డా.జె.వి.నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. మొదటి రోజు 20 మ్యాచ్లు జరిగాయి. గురువారం 24 మ్యాచ్లను నిర్వహించనున్నట్లు నవీన లావణ్య లత తెలిపారు.

మెగాస్టార్ చిరంజీవి సూపర్ హిట్ యాక్షన్ డ్రామా ఇంద్ర, 8 ఏళ్ల తర్వాత మళ్లీ మీ జీ సినిమాల్లో!

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: సరికొత్త సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ సినిమాలు మెగా బ్లాక్బస్టర్ మూవీ 'ఇంద్ర'తో ఈ ఏడాదిని ఘనంగా ముగించేందుకు సిద్ధమైందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి, సోనాలీ బింద్రేజంటగా నటించిన యాక్షన్ ఎంటర్ టైనర్ ఇంద్ర, ఎనిమిదేళ్ల తర్వాత మరోసారి బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు జీ సినిమాలు వేదికగా ఇంద్ర సినిమా ప్రసారం కానుందన్నారు. ఈ చిత్రం సమాజంలో లోతుగా పాతుకుపోయిన శత్రుత్వాన్ని అంతం చేసేందుకు ఇంద్రసేనా రెడ్డి చేసిన ప్రయత్నాన్ని చక్కగా చూపిస్తుందన్నారు. క్షమాగుణం, సయోధ్య, న్యాయం యొక్క ఇతివృత్తాలే ప్రధాన కథాంశంగా ఈ చిత్రం రూపొందిందన్నారు. ఈ సినిమా మూడు నంది అవార్డులను గెలుచుకుందనీ, ఉత్తమ నటుడి విభాగంలో చిరంజీవి ప్రశంసలు అందుకున్నారు.

యుద్ధాలతో పర్యావరణానికి తీవ్రమైన ముప్పు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలకు వ్యతిరేకంగా శాంతి -అహింస అనేటువంటి సిద్ధాంతాలను ప్రచారం చేయడం,పర్యావరణాన్ని పరిరక్షించాలి లేకుంటే భవిష్యత్తు ఉండదని నోబెల్ పీస్ ప్రైజ్ సెలక్షన్ కమిటీ మెంబర్, ప్రపంచశాంతి దూత డా.బాలకృష్ణ కుర్వే పేర్కొన్నారు. బుధవారం గాంధీనగర్లోని ప్రెస్క్లబ్లో నవభారత్ నిర్మాణ సంఘం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఫర్ పీస్ డిజార్మెంట్ & ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఛైర్మన్ సూరేపల్లి ఎస్.రవికుమార్ అధ్వర్యంలో కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.బాలకృష్ణ కుర్వే మాట్లాడుతూ ప్రపంచ శాంతకి విఘాతం కలిగిస్తున్న ఎన్నో రకాల ఆయుధాలలో కీలక పాత్ర పోషిస్తున్నవి మానవ మందుపాతరలు. ఇవి ఎంతో నష్టాన్ని కలిగిస్తున్నాయి. ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తున్న చిన్నతరహా మారణాయుధాలలో ఇవి పెద్దన్నలు అని చెప్పుకోవచ్చు. ఒకనాడు ప్రతి నిమిషానికి ఎక్కడో ఓ చోట మందుపాతరలు పేలి మనుషులు చనిపోయేవారు. కంబోడియా, వియత్నాం, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్ వంటి యుద్ధాలు జరిగిన దేశాల్లో విపరీతమైన నష్టాన్ని కలిగించాయి. మానవుల కంటే జంతువులు వీటిపై కాలు మోపిన వెంటనే గాయపడటమో, చనిపోవటమే జరుగుతుంది.. మందుపాతరలు పాతిపెట్టే ఖర్చుకటే వాటిని వెలికితీసే ఖర్చు ఎక్కువగా వుంటుంది. మందుపాతరలు వెలికి తీసే ప్రయత్నంలో అంతర్జాతీయ మరియు ఐక్యరాజ్య సమితి సభ్యులు గాయపడటం, మరణించడం కూడా జరిగింది. కాబట్టి వీనిని నిషేధించాలని 1994లో కెనడ దేశ రాజధాని హటోవా మరియు అన్ని దేశాలు కలిపి ఒక తీర్మానాన్ని ఆమోదించాయి. మానవ మందుపాతరలు నిషేధించాలని, వాటి నిలువలను కూడా నిర్మూలించాలని దాదాపు 164 దేశాలు సంతకాలు చేశాయి. అసలు విషయమేమిటంటే పెద్దన్న పాత్ర పోషిస్తున్న అమెరికా ఈ ఒప్పందంపై సంతకం చేయలేదు.సరిహద్దుల సమస్యల కారణంగా, టెర్రరిస్టులు, చొరబాటు దారులు కారణంగా భారతదేశం కూడా సంతకం చేయలేదన్నారు.దాదాపు అంతర్జాతీయంగా శాంతికాముకులు, కొన్ని శాంతి కోరే దేశాలు, స్వచ్ఛంద సంస్థల 30 సంవత్సరాల కృషి వల్ల నేడు మందుపాతరలు లేకుండా పోయాయి. కానీ క్లస్టర్ మునిషన్స్ (సామూహిక బాంబులు) నేటికీ కొన్ని దేశాలు వినియోగిస్తున్నాయి. వీటిని తక్షణమే నిషేధించాలని శాంతికాముకులుగా తాము డిమాండ్ చేస్తున్నాం అన్నారు.సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ పర్యావరణ స్పృహ సమాజాన్ని కలిగించాలని సదుద్దేశంతో ఈ రకమైనటువంటి సమావేశాన్ని ఏర్పాటు చేసి కేవలం ప్రసంగాలే కాకుండా దానిమీద మన కవుల యొక్క మనోభావాలను కూడా కవితలు చేస్తున్నటువంటి దీనిని మనం ప్రత్యేకంగా అభినందించాల్సిన అవసరం ఉంది అన్నారు.ఎస్.రవికుమార్ మాట్లాడుతూ ఇండియా మొత్తం తిరిగి ఈ ఉద్యమాన్ని మేం 30 యేళ్ళుగా కొనసాగిస్తున్నాం. అన్నారు.కవులు శాంతికాముకులు కాబట్టి, కవి సమ్మేళనం ఏర్పాటుచేసి వారికి ఇందులో భాగస్వాములను చేశాం. ఇందులో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కవులు శాంతిని కోరుతూ, పర్యావరణాన్ని కాపాడమంటూ మంచి మంచి కవితలు వినిపించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆర్.ఆర్.గాంధీ నాగరాజన్, సీనియర్ జర్నలిస్టు డా.ఘంటా విజయ్కుమార్, నవమల్లెతీగ సంపాదకులు కలిమిశ్రీ, సింగర్ సత్యస్వాతి, 64 కళలు డాట్కామ్ ఎడిటర్ కళాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

జావా యెజ్డీ కీప్ రైడింగ్ లో కొత్త అధ్యాయం

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): శీతాకాలం కొనసాగుతుండగా, స్వేచ్ఛా స్ఫూర్తి గల బైకర్లందరికీ రైడ్ కోసం బయలుదేరమని, 'కీప్ రైడింగ్' కార్యక్రమంతో మన అందమైన దేశాన్ని అన్వేషించమని జావా యెజ్డీ మోటర్సైకిల్స్ పిలుపునిస్తోంది. ఈ కార్యక్రమం కింద ఈనెల 31లోపు జావా 42, యెజ్డీ ఐ రోడ్స్టర్ కొనుగోలుతో, మొదటి నెల ఇంధనం ఉచితంగా అందించనున్నారు. ఈ వేరియంట్లను బుక్ చేసి, డెలివరీ చేసే కస్టమర్లందరూ 'కీప్ రైడింగ్' కార్యక్రమం కింద రూ. 30,000 వరకు ప్రయోజనాలను పొందవచ్చు.

శానిటేషన్ పనులు పరిశీలించిన కటకం



విశాలాంధ్ర-పెడన: పెడన పట్టణ ప్రజల ఇలవేల్పు గ్రామ దేవత పైడమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ ఆలయ ప్రాంగణంలోని శానిటేషన్ పనులను పరిశీలించారు. పైడమ్మ అమ్మవారి దర్శనార్థమై చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను యుద్ధ ప్రాతిపదికిన చేయాలని పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 1 వ వార్డు కౌన్సిలర్ బళ్ల. పద్మావతి,6 వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ ఖయ్యూం బాబూలాల్,21 వ వార్డు కౌన్సిలర్ పిచ్చుక సతీష్ బాబు, 18వ వార్డ్ ఇంచార్జ్ కోమట్ల అనిల్కుమార్, యువ నాయకులు కటకం నాగ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాకుళపు సుబ్బారావు, సిరివెళ్ల సూర్యనారాయణ, చిల్లి ముంత శీను తదితరులు పాల్గొన్నారు

పేదరిక నిర్మూలనలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులను పరిగణలోకి తీసుకుని రుణాలను ఇస్తూ సమాజంలోని పేదరిక నిర్మూలనలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు బ్యాంక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని స్పందన సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం జరిగింది. మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని)తో కలిసి ఆయన వివిధ అంశాలపై బ్యాంక్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, ఈ క్రమంలో అవసరం మేరకు రుణాలను అందించి వారి అభ్యున్నతికి తోడ్పడాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. అదే విధంగా వారు తిరిగి చెల్లించే రుణాల లావాదేవీలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా బ్యాంకర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. బ్యాంకు లావాదేవీల వ్యవహారాల్లో బ్యాంకులకు లబ్ధిదారులకు మధ్య సహాయకులుగా వ్యవహరించే బ్యాంకు కరస్పాండెంట్లు అవకతవకలకు పాల్పడితే బ్యాంకర్లు పూర్తి బాధ్యత వహించాలని చెప్తూ అక్రమాలను నిరోధించేందుకు గ్రూపు సభ్యుల్లోని బంధువులను బ్యాంక్ కరస్పాండెంట్లుగా నియమించరాదని సూచించారు. కౌలు రైతుకు సీసీఆర్సి కార్డు ఆధారంగా రుణాలను మంజూరు చేయాలని, వెబ్ ల్యాండ్ లోని భూ యజమాని భూమి ఆధారంగా కూడా రుణాలు మంజూరు చేసే విధంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని బ్యాంక్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్యే పేర్ని నాని మాట్లాడుతూ రూ.20 లక్షలకు పైబడిన రుణాల మంజూరుకు డిఆర్డిఏ, మెప్మా అధికారుల సంతకాలను బ్యాంకర్లు డ్వాక్రా సంఘాలను అడుగుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అందుకు ఆయన బ్యాంక్ అధికారుల వివరణ కోరారు. గ్రూపుల్లోని ఎవరైనా సభ్యులు చనిపోయినా లేదా వలస వెళ్లిన వారి సందర్భంలో తాము ఎంసిపి (మైక్రో క్రెడిట్ ప్లాన్) మీద మాత్రమే వారి సంతకాలను కోరామని బ్యాంకర్లు వివరణ ఇవ్వగా, అట్టి సందర్భాలలో కూడా అధికారుల ఆథెంటికేషన్ అవసరం లేదని గ్రూపు సభ్యుల తీర్మాన పత్రాన్ని ప్రామాణికంగా తీసుకుని రుణాలను మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. మచిలీపట్నంలో 792 టిడ్కో గృహాలకు గాను 696 రుణాలు మంజూరు అయ్యాయని, మిగిలిన 96కి కూడా రుణాలు మంజూరు అయ్యేవిధంగా పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలని చెప్పారు. ఈ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శంకర్ జిత్ ఎం.బజాని, ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, లీడ్ బ్యాంక్ మేనేజర్ జయవర్ధన్, డి ఆర్ డి ఏ పిడి పిఎస్ఆర్.ప్రసాద్, జిల్లా పరిశ్రమల అధికారి ఆర్.వెంకట్రావు, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పార్ట్ టైం లెక్చరర్స్-నాన్ టీచింగ్ సిబ్బందికి కనీస వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : జీవో నెంబర్ 328 ప్రకారం పార్ట్ టైం లెక్చరర్ గా,నాన్ టీచింగ్ సిబ్బందిగా పనిచేస్తున్నాము అని ప్రస్తుత ముఖ్యమంత్రి పాదయాత్ర సమయంలో తమకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ముఖ్యంగా కనీసం వేతనం ఇచ్చి,జీఓ 35ను రద్దు చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ కాలేజెస్ టెంపరరీ / పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆరిగి జోషిరావు డిమాండ్ చేశారు. బుధవారం గాంధీనగర్లోని ప్రెస్క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము గత 15 సం,లుగా క్లియర్ ఆగనిస్ట్ పోస్టులలో జీవో నెంబర్ 328 ప్రకారం పార్ట్ టైం లెక్చరర్స్,నాన్ టీచింగ్ సిబ్బంది గా పనిచేస్తున్నామన్నారు. జీవో నెంబర్ 35ను 2005లో తీసుకురావటం ఎయిడెడ్ పోస్టు నిలిపివేశారు.దాంతో మేనేజ్మెంట్ తమను పార్ట్ టైం లెక్చరర్స్గా,నాన్ టీచింగ్ సిబ్బందిగా నియమించుకొని రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నాము. ఏపీ ఎయిడెడ్ కాలేజీల్లో చదివే ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ, ఓసీలలోని, వెనుకబడిన విద్యార్థులు ఈ ఎయిడెడ్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు.ఎందరో విద్యార్థులు డాక్టర్లు,ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపిఎస్ గా ఎంపిక అయ్యారని అయితే విద్యను బోధించిన తాము మాత్రం జీవితాలు దుర్భరంగాను, దయనీయస్థితిలో ఉన్నాయన్నారు. 2018 జూలై 25న ప్రజా సంకల్ప యాత్ర చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసి సమస్యను తెలియజేశామని ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం రాగానే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు.అధికారంలోకి రాగానే సీఎంను కలవగా పర్సనల్ సెక్రటరీని పిలిచి డిగ్రీ కాలేజీలు పనిచేసే అధ్యాపకులకి, జూనియర్ కాలేజీలు పనిచేసే అధ్యాపకులకు,నాన్ టీచింగ్ సిబ్బందికి (ఎం.టి.ఎస్) మినిమం టైం స్కేల్ అమలు చేయమని ఆదేశించడం జరిగిందని అన్నారు.కాని ఇంతవరకు ఆ హామీ అమలు కాలేదన్నారు.దాంతో ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించటం జరిగిందన్నారు. కోర్టు తీర్పు తమకు అనుకూలంగా వచ్చిందన్నారు.ఇప్పటికైన తక్షణం తమకు కోర్టు తీర్పు ప్రకారం కనీసం వేతనం,జీఓ 35 ను రద్దు చెయ్యాలని కోరుతున్నామన్నారు. దానిలో భాగంగా గురువారం విజయవాడ ధర్నాచౌక్ వద్ద నిరసన చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్ బి.రాజా రామ్,నాన్ టీచింగ్ స్టాఫ్ సిహెచ్ మురళి కృష్ణ,ఎం.నాగేశ్వరరావు,బి.శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేకతపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరులోని వి.వి. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైనాన్స్ కళాశాల యందు జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) వారి ఆధ్వర్యం ర్యాగింగ్ నిర్మూలన పై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ %ా%. శ్రీకాంత్ (డిఎస్పీ) గుడివాడ నుండి వచ్చేసారు. ఈ కార్యక్రమంలో జి. సత్యనారాయణ (ఎస్ ఐ) గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా కళాశాల ప్రిన్సిపాల్ డాఎం ఎ .లక్ష్మణరావు మాట్లాడుతూ ర్యాగింగ్ వల్ల ఇంతవరకు కళాశాలలో ఎలాంటి సమస్యలు తలెత్తలేదని చెప్పారు. అలాగే కళాకాలలోని ర్యాగింగ్ వ్యతిరేకత కమిటీ ని ఏర్పాటు చేసామని విద్యార్థులు ఆ సేవలను వినియోగించుకోవచ్చునని తెలిపారు. ముఖ్య అతిథి విచ్చేసిన డిఎస్పీ శ్రీకాంత్ మాట్లాడుతూ ఒక విద్యార్థిని మానసికంగా, శారీరకంగా హింసించిన, ఒకరి పట్ల అసభ్యంగా ప్రవర్తనూ మాట్లాడిన, బెదిరించడం వంటివి ర్యాగింగ్ చర్యల క్రింద పరిగణించబడతాయని తెలిపారు. ర్యాగింగకు పాల్పడిన విద్యార్థులను క్లాసులకు బహిష్కరించడం, డిబార్ చేయడం, అడ్మిషన్ కాన్సిల్ చెయ్యడం, స్కాలర్షిప్ ని రద్దు చేయడం వంటి శిక్షలు వేసే అధికారం కళాశాలకు ఉంటుందని తెలిపారు. ర్యాగింగ్ సమస్య తీవ్రమైనది అయితే జరిమానాలు పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే రోడ్డు భద్రత, వాహనాలు నడపడం, ట్రాఫిక్ నియమాలు, గుర్తులు వంటి వాటిపై ఒక గెస్టలెచ్చెర్ అందించి వివరణ ఇచ్చారు. అలాంగే విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దని, వాటివల్ల నేరప్రవృత్తి పెరగటమే కాక, వారి కుటుంబం నష్టపోతుందని, దేశానికి ద్రోహం చేసిన వారవుతారని తెలిపారు. విద్యార్థులంతా స్వయక్రమశిక్షణతో మెలిగి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, గొప్ప శాస్త్రవేత్తలుగా మారి దేశానికి గర్వకారణంగా మారాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భముగా ముఖ్య అతిథిని మెమెంటో బహుకరించి సతరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు ఎన్ ఎస్ ఎస్ ప్రతినిధి శ్రీ వి. ఎల్. వినోద్ కుమార్, అధ్యాపకులు డాఎటి. ప్రశాంతి, డా? టి. బాలకృష్ణ,డి.లావణ్య, వి. రజిని,టి.కుందన,రమ్య తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్ గ్యారింటీకి విశేష స్పందన

విశాలాంధ్ర-అవనిగడ్డ : బాబు షూరిటీ భవిష్యత్ గ్యారింటీ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారింటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం 2 వ వార్డులోని పలు ప్రాంతాల్లో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు , జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన ఉమ్మడి మానిఫెస్టోను ఇంటింటికి వివరించి రాష్ట్రానికి జగన్ అవసరం లేదని, ఒక్క చాన్స్ పేరుతో రాష్ట్రాన్ని నిలువునా తాకట్టు పెట్టిన వ్యక్తి జగన్మోహన్రెడ్డి అని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కాయమని, రాష్ట్రం సైకో జగన్ రెడ్డితో 50 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిందన్నారు. వైసిపి పిల్ల సైకోలు ఇసుకను దిగమించి అనకొండలుగా మారి, అభాగ్యుల ప్రాణాలను సైతం వారి ధనదాహర్తికి బలిపెడుతున్నారని రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందో లేదో అర్థం కానీ పరిస్థితిలో ప్రతి పక్ష నేతలు ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తుంటే పోలీస్ యంత్రాంగంతో అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. జగన్మోహన్రెడ్డికి అధ్వానంగా తయారైన రహదారులు కనిపించడం లేదా అని అన్ని రకాలుగా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోని రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్.పి.టి.సి జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మత్తి శ్రీనివాసరావు, మాజీ ఎం.పి.పి నియోజకవర్గ మహిళా పార్టీ అధ్యక్షురాలు బండె కనకదుర్గ, గ్రామ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, మాజీ ఉపసర్పంచ్ ఘంటశాల రాజమోహన్రావు (కన్నయ్య), మోగావత్తు గోపి, యలవర్తి చిన్న, బచ్చు రఘునాథ్, బర్మా శ్రీను, మైలా హరిబాబు, బడె సుబ్బారావు, నగిడి గోవిందు, భోగాధి బాలకృష్ణ, గరికిపాటి హరిబాబు లతో పాటు పెద్ద ఎత్తున ఆ పార్టీ నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

మండలంలో కనిపించని ఆడుదాం ఆంధ్రా

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి మంగళవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని గుంటూరు నల్లపాడులో అట్టహాసంగా ప్రారంభించారు. మొదటి రోజు భారీగా జరిగిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం, రెండవ రోజు అయిన బుధవారం మాత్రం ఎక్కడా కనిపించలేదు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం వల్ల పెద్దగా ఒరిగేది ఏమీ లేదని, క్రీడాకారుల్లో నిరుత్సాహం ఉండటంతో ఆశక్తి కనబరచిన దాకలాలు లేవు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున భారీగా నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాలోని క్రీడాకారులను ప్రతిభ వెలికి తీయాలని నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి గ్రామీణ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అంగన్వాడీ యూనియన్ మహిళా వర్కర్లు డిమాండ్ చేశారు. బుధవారం ఐ.సి.డి.ఎస్ కార్యాలయం వద్ద 16 వ రోజు నిరసన దీక్ష కొనసాగించారు. అంగన్వాడీ మహిళా నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మేల్కోని అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించకపోతే అంగన్వాడీ కార్యకర్తలకు తోడుగా మేము కూడా రొడ్డు ఎక్కుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, అంగన్వాడీ మహిళా యూనియన్ నేతలు, పలువురు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయుడిని దర్శించుకున్న జొన్న విత్తుల

విశాలాంధ్ర-అవనిగడ్డ : ప్రముఖ కవి, సిని దర్శకుడు జొన్నవిత్తుల రామలింగేశ్వర శాస్త్రి దివిసీమలోని అతి ప్రాచీన దేవాలయం అయిన అవనిగడ్డలోని లక్ష్మీనారాయణ స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రముఖ ఆలయాల సందర్శనలో భాగంగా దాదాపు 100 ఆలయాలను సందర్శిస్తున్నట్లు జొన్నవిత్తుల విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా చౌళ్ళ రాజులు ప్రతిష్టించిన ఆలయ విశేషాలను ప్రాముఖ్యతను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అర్చక స్వామి దివినరసింహమూర్తి జొన్నవిత్తులకు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందచేశారు. ఆయన వెంట శతవధాని, ప్రముఖ కవి, పండితుడు పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ రాగా దివిసీమలోని ఆలయాలను సందర్శించేందుకు పూర్తి ఏర్పాటు చేశారు.

ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర పోటీలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలోని పలు సచివాలయాలలోని పాఠశాలల క్రీడా ప్రాంగణాలలో ఆటలపోటీలు బుధవారం నుంచి ప్రారంభమైనాయి. ఆడుదాం ఆంధ్ర పోటీలను మంగళవారం ఎమ్మెల్యే మొవ్వ లో ప్రారంభించగా ,మిగిలిన గ్రామాలలోఆయాప్రజా ప్రతినిధులు లాంఛనంగా ప్రారంభించినా ఆటలను మాత్రం నేటి నుంచే ప్రారంభించారు. దీనిలో భాగంగా మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్లో పి.డి. అప్పిగట్ల రామారావు ఆధ్వర్యంలో కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. చినముత్తేవి లో క్రీడా మైదానం పోటీలు నిర్వహించడానికి అనుకూలంగా లేకపోవడంతో ఆ సచివాలయంలో నమోదైన క్రీడాకారులు మొవ్వహై స్కూలుకి తరలివచ్చారు. ఈ హైస్కూల్లో మొవ్వ-1, మొవ్వ-2 సచివాలయాలలో నమోదైన క్రీడాకారులు, చినముత్తేవి నుంచి వచ్చిన క్రీడాకారులు పోటీలలో పాల్గొని ఆడారు. ఇదే సమయంలో కొన్ని సచివాలయాలలో ఆటలు ప్రారంభించలేదన్నట్లుగా తెలిసింది.

ఉచిత పథకాలు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దేశంలోని రాజకీయ పార్టీలన్నీ ఓటర్లను ప్రజలను ఎన్నికల సమయంలో సంక్షేమ పథకాలు ప్రకటిస్తూ వాళ్ల పార్టీలకు మడుగులుత్తే వాళ్ళుగా ప్రజలను భ్రమింప చేస్తూ ఎన్నికల్లో గెలిపిస్తేనే మీకు ఈ పథకాలు వస్తాయనే భ్రమ కల్పిస్తూ మోసం చేస్తూన్నాయని ఇటువంటి పరిస్థితుల్లో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్ళతూ ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు హక్కులు కల్పించాలనే లక్ష్యంతో ఒక మాజీ జవాన్గా ఆంధ్ర కిసాన్ 47 పార్టీ స్థాపించినట్లు కడప జిల్లాకు చెందిన అయ్యప్ప రెడ్డి రాజారాంరెడ్డి తెలిపారు. బుధవారం గాంధీనగర్లోని ప్రెస్క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక రైతుగా ఒక జవాన్గా జై జవాన్ జై కిసాన్ అని నినాదానికి నిలువెత్తు నిదర్శనం నూటికి నూరుపాలు న్యాయం చేయలనే పార్టీని స్థాపించి రానున్న సాధరణ ఎలక్షన్లలో పోటీ చేయబోతున్నామన్నారు. అందులో భాగంగా అంగన్వాడీ వర్కర్లు,ఆయాలు, సచివాలయంలో ఉండే గ్రామ వాలంటీర్లు ,వార్డువాలంటీర్లు, ఆశా వర్కర్లును, అందరినీ కలుపుకొని వాళ్ల కుటుంబాలలో నుండి 175 నియోజకవర్గాలకు ఎమ్మెల్యే,ఎంపీ స్థానాలకు నిలబెడుతున్నామన్నారు. అంగన్వాడిలు,ఆశ వర్కర్లను,వార్డు వాలంటీర్లు ప్రపభుత్వ ఉద్యోగులగా గుర్తిస్తామన్నారు. పోలీస్లకు 8 గంటల పని గంటలు, వారాంతపు సెలవులు ఇచ్చి పని భారం తగ్గించే విధంగా చేస్తామన్నారు.ఆంధ్ర కిసాన్ 47 పార్టీ ఎందుకంటే ఆంధ్రులకు రాజధాని విషయంలో మద్రాసు నుంచి ఇప్పటివరకు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. చంద్రబాబు,జగన్, పవన్ మనకు పేర్లు చెప్పి మనకు సంక్షేమంటున్నారు. రైతుల,ప్రజల పేరు చెప్పి ఆ పార్టీలు అధికారం చెలాయిస్తున్నాయి అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి గవర్నమెంట్ జాబ్ హెూల్డర్ గా నియమించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో లామ్ జై బాబు, జయరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్కు బియ్యం వితరణ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అధ్వర్యంలో నడుస్తున్న అన్న క్యాంటీన్ కు పట్టణానికి చెందిన కొత్తమాసు అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కొత్తమాసు రామారావు, ప్రమీల దంపతులు అన్న క్యాంటీన్ కు 40 రైస్ (బియ్యం) మూతల ను వితరణగా తాతయ్య చేతుల మీదుగా అన్న క్యాంటీన్ నిర్వహకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కేళి నాగేశ్వరరావు, చిలుకూరి వెంకటేశ్వర్లు,అన్నెపాక దుర్గా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-నందిగామ: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమ్మె పిలుపులో భాగంగా నందిగామ మున్సిపల్ కార్మికులు మోకాళ్లపై రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా సిఐటి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని మున్సిపల్ విభాగంలో పనిచేసే కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రమాద భీమ సౌకర్యం రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి సైదా నరేష్ నాగరాజు రూతమ్మ చిన్నమ్మాయి బేబీ కోటేశ్వరావు ఏసోబు లాజరు రామారావు సతీష్ తదితరులు పాల్గొన్నారు